క్లుప్తంగా

సీఎంను కలిసిన విప్



సీఎం రేవంత్‌రెడ్డితో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ : దావోస్ పర్యటన ముగించుకుని రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకొచ్చిన సీఎం రేవంత్‌రెడ్డి, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబులను ప్రభుత్వవిప్ ఆది శ్రీనివాస్ మంగళ వారం కలిశారు. హైదరాబాద్‌లో వారిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

కుష్టువ్యాధిని ప్రారంభ దశలో గుర్తించాలి



మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో రజిత

సిరిసిల్ల: కుష్టువ్యాధిని ప్రారంభదశలో గుర్తిస్తే అంగవైకల్యం కలగకుండా నివారించవచ్చని డీఎంహెచ్‌వో డాక్టర్ ఎస్.రజిత అన్నారు. కలెక్ట రేట్‌లో మంగళవారం కుష్టువ్యాధిపై అవగా హన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భం గా ఆమె మాట్లాడుతూ, జిల్లాలో స్పర్శ్ కా ర్యక్ర మంలో భాగంగా ఈనెల 30 నుంచి ఫిబ్రవరి 13 వరకు క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించా ల న్నారు. హైస్కూల్, రెసిడెన్షియల్ హాస్టల్లో పిల్లలకు అవగాహన కల్పించి ప్రతిజ్ఞ చేయిం చాలన్నారు. ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ సంపత్, అనిత,శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అగ్రస్థానంలో నిలపాలి

ఎల్లారెడ్డిపేట: రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించి ఎల్లారెడ్డిపేట పీహెచ్‌సీని జిల్లాలో అగ్రస్థానంలో నిలపాలని డీఎంహెచ్‌వో రజిత కోరారు. మండలంలోని రాచర్లబొప్పాపూర్ ఆరోగ్య ఉప కేంద్రంలో వైద్యసిబ్బందితో మా ట్లాడారు. ఆస్పత్రికి వచ్చే రోగులను పరీక్షించి అవసరమైన మందులు అందించాలన్నారు. వై ద్యులు సారియా, డీడీఎం కార్తీక్ పాల్గొన్నారు.

కేజీబీవీ సందర్శన

వీర్నపల్లి: మండలంలోని కస్తూరిబాగాంధీ బాలికల విద్యాలయాన్ని డీఎంహెచ్‌వో రజిత మంగళవారం సందర్శించి ఆరోగ్య శిబిరం ని ర్వహించారు. విద్యార్థులకు పరీక్షలు చేసి మం దులు పంపిణీ చేశారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ వసతి గృహం పరిసరాలను పరిశు భ్రంగా ఉంచుకోవాలన్నారు. అనంతరం రెం డురోజుల్లో ప్రారంభం కానున్న పీహెచ్‌సీని పరిశీలించారు. తహసీల్దార్ మారుతిరెడ్డి తదిత రులు పాల్గొన్నారు.

గురుకులాల్లో ప్రవేశాలకు దరఖాస్తులు

సిరిసిల్లకల్చరల్: రాబోయే విద్యాసంవత్సరం లో ఎస్సీ, ఎస్టీ, బీసీ గురుకులాల్లో 5వ తరగతి ప్రవేశాలకు అర్హులు దరఖాస్తు చేసుకోవాలని ఆ సంస్థ జిల్లా కోఆర్డినేటర్ ప్రకటనలో తె లిపారు. అలాగే ఆయా గురుకులాల్లో ఖాళీగా ఉన్న 9వ తరగతి ప్రవేశాలు కూడా పొందవ చ్చని పేర్కొన్నారు. గౌలిదొడ్డి, అలుగునూర్‌లో ని సీవోఈ (సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ), ఖమ్మం, పరిగిలో 8వ తరగతి, రుక్మాపూర్‌లోని సైనిక్ స్కూల్, మల్కాజ్‌గిరిలోని ఫైన్ ఆర్ట్స్ స్కూళ్లలో 6వ తరగతి కోసం దరఖాస్తు చేసుకునే వీలుం దన్నారు. ఆసక్తి, అర్హత గలవారు ఆన్‌లైన్‌లో ప్రవేశ పరీక్ష కోసం ఫిబ్రవరి 1లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

పోడు భూములకు పట్టాలివ్వాలి

కోనరావుపేట: మండలంలోని మరిమడ్ల గ్రామంలో కొండం చెరువులోని సర్వే నంబర్ 13,14లో 80 ఎకరాలు పోడు చేసుకుంటున్న రైతులకు పట్టాలు ఇవ్వాలని, వారిపై కేసులు ఎత్తివేయాలని సీపీఐ వేములవాడ నియోజక వర్గ ఇన్‌చార్జి కడారి రాములు డిమాండ్ చేశారు. మంగళవారం సదరు భూములను పరిశీలించి మాట్లాడారు. రైతులకు పట్టాలు ఇవ్వాలని విప్ ఆది శ్రీనివాస్‌ను కోరినట్లు తెలిపారు. నాయకు లు గాజుల పోశెట్టి, కడకుంట్ల రాయనర్సు, జిం క రాజవ్వ, కడకుంట్ల అర్జున్, పోకలకార్ సత్తిబాయ్, జ్యోతిలక్ష్మి, రాములు, రాజవ్వ, మార్వాడీ లింగవ్వ తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి



ఇల్లంతకుంట: మండలంలోని ఆటోలకు క్యూఆర్ కోడ్‌తో అనుసంధానం చేసి మంగళ వారం స్టిక్కర్లు వేసినట్లు ఎస్సై శ్రీకాంత్ గౌడ్ తెలిపారు. ఎస్సై మాట్లాడుతూ.. ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, పరిమితికి మించి ప్రయాణికులను తరలించవద్దన్నారు. మండలంలోని ఆటో యూనియన్ అధ్యక్షుడు ఆటో డ్రైవర్లు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు

విద్యార్థులకు అవగాహన

గంభీరావుపేట: మండలకేంద్రంలోని కేజీ టు పీజీ ప్రాంగణంలోని విద్యాసంస్థల్లో, కేజీ బీవీ లో చదువుతున్న విద్యార్థులకు మంగళవారం మానసిక వ్యాధులు, ప్రథమ చికిత్సపై ప్రము ఖ సైక్రియాటిస్ట్ ప్రవీణ్ కుమార్ అవగాహన క ల్పించారు. సీహెచ్‌వో రమేశ్, ప్రిన్సిపాల్ విజయలక్ష్మి, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

డబుల్ రోడ్డుకు మోక్షమెప్పుడో ?

- ఏళ్లుగా ఎదురుచూస్తున్న కొత్తపల్లి ప్రజలు
- పలుసార్లు విన్నవించినా పట్టించుకోని అధికారులు
- ఇబ్బంది పడుతున్న ప్రయాణికులు



గంభీరావుపేట మండలంలోని కొత్తపల్లి రోడ్డు

గంభీరావుపేట: మండలంలోని కొత్తపల్లి గ్రామ శివారులోని సిద్దిపేట–కామారెడ్డి ప్రధాన రహదారి నుంచి నాలుగు కిలోమీటర్ల దూరంలో ఉన్న సిద్దిపేట జిల్లా శిలాజీనగర్ వరకు డబుల్ రోడ్డు నిర్మాణం కలగానే మారింది. ఏళ్ల తరబడి ఇక్కడి ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నా పట్టించుకోవడం లేదు. నాయకులు, గ్రామ స్తులు డబుల్ రోడ్డుకావాలని నిరాహార దీక్షలు, ధర్నాలు చేస్తూనే ఉన్నారు. తాజాగా కొత్తపల్లి నుంచి మండలకేంద్రానికి గ్రామస్తులు మహా పాదయాత్ర చేపట్టారు.

రెండు జిల్లాలను కలిపే రహదారి..

రాజన్న సిరిసిల్ల, సిద్దిపేట జిల్లాలను కలిపే ఈ రోడ్డును నాలుగు కిలోమీటర్లు డబుల్ రోడ్డుగా మార్చితే అంతర్‌జిల్లా రహదారిగా మారనుంది. గ్రామానికి అటు, ఇటువైపు డబుల్ రోడ్లు ఉన్నాయి. కానీ కొత్తపల్లి గ్రామం మీదనుంచి నాలుగు కిలోమీటర్లు మాత్రమే డబుల్ రోడ్డు లేదు. కొత్తప ల్లికి ఆనుకొని ఉన్న సిద్దిపేట జిల్లా శిలాజీనగర్ వరకు డబుల్ రోడ్డు ఉంది. ఇటు గ్రామ శివారులో నుంచి సిద్దిపేట, కామారెడ్డి ప్రధాన డబుల్‌రోడ్డు వెళ్తోంది. రెండింటిని అనుసంధానం చేస్తే రాకపోక లకు సౌకర్యంగా ఉంటుంది.

రోడ్డుపై ప్రయాణం అవస్థలే..

కొత్తపల్లి రోడ్డుగుండా సిద్దిపేట జిల్లా శిలాజీనగర్, గంభీర్‌పూర్, చీకోడు, దుబ్బాక, రామక్కపేట, ఆకా రం గ్రామాలతో పాటు జిల్లాలోని కొత్తపల్లి, శ్రీగాధ, రాజుపేట, కోళ్లమద్ది, లింగన్నపేట గ్రామాల ప్రజలు నిత్యం ప్రయాణం చేస్తుంటారు. ఇటు కామారెడ్డి, అటు సిద్దిపేట పట్టణాలకు వెళ్లాలంటే ఇదే రోడ్డు ప్రధానం. సింగిల్ రోడ్డు కావడం, అక్కడక్కడ గుం తలు పడడంతో ప్రయాణికులకు ఇబ్బందులు తప్పడం లేదు.

డబుల్‌రోడ్డు వేయాలి



గ్రామంలోని యువత, విద్యార్థులు, ప్రజలందతా కలిసి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చే ఆందోళన కార్యక్రమాలు చేప ట్టాం. కానీ స్పందన రావడం లేదు. డబుల్ రోడ్డు లేక నిత్యం ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. రోజువందల సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. రోడ్డు ఆవశ్యకత గురించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. ప్రభుత్వం స్పందించి డబుల్‌రోడ్డు వేయాలి.

– గౌటే గణేశ్, కొత్తపల్లి

సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలి



డబుల్ రోడ్డు కోసం నిధులు మంజూరుచేయాలి. గ్రామంలో సెంట్రల్ లైటింగ్ వ్యవస్థ ఏర్పాటు చేయాలి. మండలంలోనే అతి పెద్ద గ్రామంగా ఉన్న కొత్తపల్లిని ప్రజాప్రతినిధులు, అధికారులు పట్టించుకోవాలి. పలుసార్లు విజ్ఞప్తిచేశాం. డబుల్ రోడ్డు ఏర్పాటు చేస్తే అం తర్‌జిల్లా రహదారిగా మారుతుంది. ప్రభుత్వం స్పందిం చి నిధులు మంజూరు చేయాలి.

– పెద్దూరి పర్శరాములు గౌడ్, కొత్తపల్లి



ఎల్లారెడ్డిపేట: మండలకేంద్రంలో వారసంతను రోడ్డుపై కొనసాగించడంతో ప్రజలు ఇబ్బం ది పడుతున్నారు. వారసంత కోసం గిద్ద చెరువు ప్రాంతంలో స్థల పరిశీలన చేసినప్పటికీ ఆచరణకు నోచుకోవడం లేదు. ప్రధాన రహదారిపై వారసంతను నిర్వహిస్తుండడంతో పలుసార్లు రోడ్డు ప్రమాదాలు జరిగాయి. ప్రతి సంతనాడు వాహనాలను దారి మళ్లిస్తు న్నారు. దీంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. వారసంత రోజు ఆ ప్రాంతం లో కనీసం విద్యుత్ లైట్లు ఏర్పాటు చేయడం లేదు. ఫలితంగా వారసంతను చీకట్లో నడు పుతున్నారు. వారసంతను గిద్ద చెరువు వద్దకు తరలించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి : ప్రవీణ్‌కుమార్, ఈవో, ఎల్లారెడ్డిపేట: సెల్ నంబర్: 8074541033

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9440243048, 9705346626

ఏడువేల ఎకరాలు అన్యాక్రాంతం



మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి సమస్యను వివరిస్తున్న చాడ వెంకట్‌రెడ్డి

సిరిసిల్ల: రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఏడువేల ఎకరాల ప్రభుత్వ భూములు అన్యా క్రాంతమయ్యాయని, బీఆర్ఎస్ పాలనలో కొందరు ఆక్రమించుకున్నారని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి, జిల్లా కార్యదర్శి గుంటి వేణు రెవెన్యూ శాఖ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి మంగళవారం హైద రాబాద్‌లో ఫిర్యాదు చేశారు. తంగళ్లపల్లి మండలం మండెపల్లి శివారులో సర్వే నంబరు 377లో 120 మందికి చెందిన దాదాపు 350 ఎకరాల ప్రభుత్వ భూములను అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం తీసు కొని ఏ ఒక్కరి కూడా పరిహారం ఇవ్వలేదని, ఆ భూములు కోల్పోయిన కుటుంబాలు జీవనోపాధి లేక చితికిపోయాయని పేర్కొన్నారు. ఆ భూముల్లో రోడ్లు వేశారని, 2013 భూ సేకరణ చట్టం ప్రకారం పునరావాస ప్యాకేజీ, ఇల్లు కట్టుకోవడానికి ప్రభు త్వం సహకరించాలన్నారు. జిల్లాలో కబ్జాకు గురైన భూములను రక్షించాలని కోరారు. వారి వెంట సుద్దాల ప్రభాకర్ తదితరులు ఉన్నారు.

బండి సంజయ్ వ్యాఖ్యలు అర్థరహితం



మాట్లాడుతున్న రాములు

సిరిసిల్లటౌన్: గద్దర్ నక్సలైట్ అని, అనేక మందిని చంపాడని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బం డి సంజయ్ చేసిన వ్యాఖ్యలు అర్థరహితమని మాల మహానాడు జాతీయ కార్యదర్శి రాగుల రాములు అన్నారు. మంగళవారం సిరిసిల్లలో మాట్లాడారు. గద్దర్ నక్సలైట్ కాదని, సామాజిక ఉద్యమకారుడని పేర్కొన్నారు. గ్రామాల్లో ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు దళితులను బహిష్కరించడం వల్లే నక్సలైట్ ఉద్య మాలు మొదలైయ్యాయని విమర్శించారు. బేషరతు గా వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. నాయకులు వంకాయల భూమయ్య, బూర బాలు పాల్గొన్నారు.

కేంద్రమంత్రి దిష్టిబొమ్మ దహనం

తంగళ్లపల్లి: మండలంలోని మండెపల్లిలో మంగళ వారం మాలసంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కేంద్ర మంత్రి బండిసంజయ్ కుమార్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా మాల సంక్షేమ సంఘం అధ్యక్షుడు సందీప్ మాట్లాడుతూ.. గద్దర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని నిరసిస్తూ దిష్టి బొమ్మ దహనం చేసినట్లు పేర్కొన్నారు. వెంటనే ఆయన తన వ్యాఖ్యల్ని వెనక్కి తీసుకోవాలన్నారు. లేకపోతే ఆందోళనలు కొనసాగిస్తామని హెచ్చరిం చారు. ఉపాధ్యక్షుడు నక్క నరేశ్, రవి, యాస మధు, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మానేరు ఆయకట్టు రైతులను ఆదుకోవాలి



కెనాల్‌ను పరిశీలిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ముస్తాబాద్: ఎగువ మానేరు కుడికాలువ ఆయకట్టు రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని బీఆర్ఎస్ మం డల అధ్యక్షుడు బొంపెల్లి సురేందర్‌రావు డిమాండ్ చేశారు. మండలకేంద్రంలో మానేరు కుడి కెనాల్‌ను మంగళవారం బీఆర్ఎస్ నాయకులు పరిశీలించారు. రెండ్రోజులుగా కుడి కెనాల్‌కు నీటిని వదలడం లేదని సురేందర్‌రావు అన్నారు. దీంతో నామాపూర్, గూడూరు, పోతుగల్, ముస్తాబాద్, తెర్లుమద్ది గ్రామాల్లో కెనాల్ కింది ఆయకట్టు కింద పంటలు ఎండిపోయే ఉందన్నారు. మల్లన్నసాగర్ ద్వారా ఎగువమానేరు ప్రాజెక్టును, ముస్తాబాద్ పెద్ద చెరు వును నింపితే సమస్య పరిష్కారం అవుతుంద న్నారు. కార్యక్రమంలో పట్టణాధ్యక్షుడు ఎద్దండి నర్సింహారెడ్డి, జెడ్పీ మాజీకో ఆప్షన్ సభ్యుడు సర్వ ర్, మనోహర్, స్వామి, కోడె శ్రీను, రాజు, సుధాకర్, నాని తదితరులున్నారు.

గుడుంబా స్థావరాలపై దాడులు



వీర్నపల్లి: మండలంలోని లాల్‌సింగ్ తండాలో గుడుంబా స్థావరాలపై ఎక్సైజ్ పోలీసులు దాడులు నిర్వహించారు. ఎస్సై ఎల్లయ్య గౌడ్ ఆధ్వర్యంలో ఓ ఇంట్లో సోదాలు నిర్వహించి 2 లీటర్ల గుడుంబా, 70 లీటర్ల పానకం, 12 కిలోల బెల్లంను ధ్వంసం చేశారు. ఇద్దరిపై కేసునమోదు చేసి దర్యాప్తుచేస్తున్నట్లు తెలిపారు. హెడ్‌కానిస్టేబుల్ బాబు, కానిస్టేబుళ్లు మల్లన్న, కార్తీక్, శ్రీను పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

సిరిసిల్ల/సిరిసిల్లకల్చరల్: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థినులకు ఆత్మరక్షణ విద్య నేర్పించేందుకు కేం ద్ర ప్రభుత్వం రాణిలక్ష్మీబాయి ఆత్మ రక్షా ప్రశిక్షక్ పథకాన్ని ప్రారంభించింది. ఈ మేరకు జిల్లాలోని 139 ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేస్తోంది. అద నంగా గుర్తించిన మరో 12 పాఠశాలల్లో బాలికలకు ఆత్మరక్షణ విద్యలో (కరాటే)శిక్షణ ఇచ్చేందుకు అను భవజ్ఞులైన శిక్షకులనుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తు న్నట్లు జిల్లా క్రీడలు, యువజన సర్వీసుల శాఖ అధికారి అజ్మీర రాందాస్ ప్రకటనలో తెలిపారు. బ్లాక్ బెల్ట్ ఉండి కనీసం రెండేళ్ల శిక్షణానుభవం, 35 ఏళ్ల లోపు వయసు గల స్త్రీ, పురుష మాస్టర్లు దర ఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఎంపికై న మాస్టర్లు వారంలో మూడు రోజులపాటు తరగతు లు నిర్వహించాల్సి ఉంటుందన్నారు. గౌరవ వేతనం నెలకు రూ.5వేలు అందజేస్తామన్నారు. ఆసక్తి గల శిక్షకులు ఈ నెల 30లోపు కలెక్టరేట్‌లోని క్రీడల శాఖ కార్యాలయంలో సంప్రదించాలన్నారు. మరిన్ని వివరాల కోసం 94402 39783, 75692 07411 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

సఖి సేవలు వినియోగించుకోవాలి



అవగాహన కల్పిస్తున్న నిర్వాహకులు

కోనరావుపేట: సఖి సెంటర్ సేవలపై విద్యార్థినులు అవగాహన పెంపొందించుకోవాలని సఖి కౌన్సిలర్ అంజలి అన్నారు. మండలకేంద్రంలోని కస్తూరిబా బాలికల విద్యాలయంలో సఖి సెంటర్ సిరిసిల్ల ఆధ్వర్యంలో మంగళవారం అవగాహన కార్య క్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... గృహహింస, వరకట్న వేధింపులు, అత్యాచారాలు, లైంగిక వేధింపులు పోక్సోచట్టం, గృహహింస చట్టాలపై అవగాహన కల్పించారు కార్యక్రమంలో సఖి కౌన్సిలర్ అంజలి, సిబ్బంది సరిత, కేజీబీవీ ప్రత్యేకాధికారి ఇందిర, ఉపాధ్యా యురాళ్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

31న రాతపరీక్ష

సిరిసిల్లకల్చరల్: జిల్లా కేంద్రంలోని ఎల్‌వీ ప్రసాద్ నేత్ర వైద్యవిజ్ఞాన సంస్థలో విజన్ టెక్నీషియన్ ఉ ద్యోగాల భర్తీకోసం ఈనెల 31న రాత పరీక్ష నిర్వ హించనున్నట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఇం టర్మీడియట్ ఉత్తీర్ణులై 18నుంచి 23 ఏళ్లలోపు యు వతీ, యువకులు పరీక్ష రాసేందుకు అర్హులున్నారు. ఒకేషనల్ ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన అభ్యర్థులు ఈ ఉద్యోగాలకు అనర్హులుగా నిర్ణయించారు. జిల్లా లోని అన్ని మండలాలతో పాటు మాచారెడ్డికి చెం దిన అభ్యర్థులందరూ దరఖాస్తుకు అర్హులేనన్నారు. ఆసక్తి, అర్హత గల నిరుద్యోగ యువత తమ విద్యా ర్హత పత్రాలతో 31న కృష్ణ సింధూర నేత్ర కేంద్రానికి 31న ఉదయం 10 గంట లకు నేరుగా హాజరు కావాలన్నారు. మరిన్ని వివరాలకు 96037 08122 నెంబర్‌లో సంప్రదించాలన్నారు.

మురుగుకాలువలు శుభ్రం

సాక్షి స్పందన

చందుర్తి: మండలకేంద్రంలోని ప్రధాన వీధుల్లో మురుగుకాలు వల్లో పేరుకుపో యిన చెత్తా చెదరాన్ని మంగళ వారం శుభ్రంచేశారు. సాక్షిలో ఈ నెల 28న ప్ర చురితమైన ×వాట్సాప్ కథనానికి అధికారు లు స్పందించారు. గ్రామపం చాయతీ కార్మికులతో మురు గు కాలువలను శుభ్రం చేయించారు.

ప్రశ్నించే గొంతును కాపాడుకుందాం

సిరిసిల్లటౌన్: ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడే ప్రభుత్వాలను ప్రశ్నించే గొంతులను కాపాడుకుం దామని ప్రజాసంఘాల ప్రతినిధులు పేర్కొన్నారు. ప్రజాసంఘాల రౌండ్‌టేబుల్ సమావేశం మంగళ వారం సిరిసిల్ల కార్మిక భవనంలో నిర్వహించగా వక్త లు మాట్లాడారు. నక్సల్స్ పట్ల కేంద్ర ప్రభుత్వ రాక్షస విధానాలను ఖండిద్దాం, ప్రశ్నించే గొంతు లను కాపాడుకుందాం అని ఈనెల 29న బషీర్బాగ్ ప్రెస్‌క్లబ్ లో సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ ఆధ్వర్యంలో సెమినార్లు నిర్వహించడం జరుగుతుందన్నారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనమనేని సాంబశివరావు, తదితరులు పాల్గొంటారని ప్రజలు పాల్గొని విజయ వంతం చేయాలని కోరారు. నాయకులు లక్ష్మణ్, బాలరాజు, రాజేందర్, శంకర్, అనిల్, సుగుణమ్మ, అంజవ్వ, రాధా, తులసి, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లోకి మళ్లీ అంజనికుమార్

వేములవాడ: వేములవాడ రూరల్ మండలం నూక లమర్రికి చెందిన మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ దొంతుల అంజనికుమార్ తిరిగి మంగళవారం బీఆర్ఎస్‌లో చేరారు. పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనర్సింహారావు ఆయనకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. నాలుగు రోజుల క్రితమే కాంగ్రెస్ పార్టీలో చేరిన అంజనికుమార్ మళ్లీ బీఆర్ ఎస్‌లో చేరడం చర్చనీయాంశమైంది. పార్టీ మండల అధ్యక్షుడు రవి, నాయకులు పాల్గొన్నారు.



కమనీయం.. నారసింహుడి కల్యాణం

ముస్తాబాద్: మండలంలోని చీకోడులో శ్రీలక్ష్మీ నర్సింహస్వామి కల్యాణాన్ని మంగళవారం కమనీయంగా నిర్వహించారు. మాఘ అమ వాస్య జాతర ఉత్సవాల్లో భాగంగా తిరు కల్యా ణ వేడుకలను అర్చకులు నరసింహాచార్యుల ఆధ్వర్యంలో నిర్వహించారు. స్వామివారి ఊరే గింపు, ఎదుర్కొళ్లు నిర్వహించారు. భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి స్వామివారి కల్యా ణాన్ని తిలకించారు. కార్యక్రమంలో రఘు రామశర్మ, గోపికృష్ణ, ఆలయ కమిటీ బాధ్యు లు, తదితరులు పాల్గొన్నారు. బుధవారం జరిగే ఎడ్లబండ్ల గిరి ప్రదర్శనకు అన్ని ఏర్పా ట్లు చేసినట్లు నిర్వాహకులు పేర్కొన్నారు.

అంతర పంటలతో అధిక ఆదాయం



కోనరావుపేట: అంతరపంటలతో రైతులు అదనపు ఆదాయం పొందవచ్చని జయశంకర్ వ్యవసాయ వి శ్వవిద్యాలయం ప్రధాన శాస్త్రవేత్త, బాధ్యులు ఎస్. శ్రీదేవి అన్నారు. మండలంలోని రామన్నపే టలో వ్యవసాయ పరిశోధనా స్థానం, ఏరువాక కేం ద్రం (తోర్నాల) ఆధ్వర్యంలో కందిలో విత్తనోత్ప త్తిపై క్షేత్ర దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు. వ్యవసాయంలో వివిధ పంటల్లో విత్తనోత్పత్తి యొక్క ప్రాముఖ్యత గురించి శాస్త్రవేత్తలు వివరిం చారు. ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ జె. విజయ్ మాట్లాడుతూ కందిలో అధిక దిగుబడులు సాధిం చేందుకు యాజమాన్య పద్ధతులు, యాసంగిలో వరిపంటను ఆశించే కాండం తొలుచు పురుగు నివారణ గురించి వివరించారు. ఉద్యానవన అధి కారి సీహెచ్ లోకేష్, శాస్త్రవేత్తలు శ్రీమతి ఏ.సరిత, డాక్టర్ సీహెచ్ పల్లవి, రైతులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

● విజయవంతం చేయాలి

తంగళ్లపల్లి: మండెపల్లి మోడల్ స్కూల్‌లో మంగళ వారం ఎస్ఎఫ్ఐ నాలుగో మహాసభల కరపత్రా లను ఉపాధ్యాయులతో కలిసి విద్యార్థి నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు మంద అనిల్‌కుమార్ మాట్లాడుతూ జిల్లాకేంద్రంలో ఫిబ్రవరి 5,6 తేదీల్లో భారత విద్యా ర్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) నాలుగో మహాసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపా ధ్యక్షుడు కుర్ర రాకేశ్, మండల అధ్యక్షుడు శెట్టగిరి నందిష్, కార్యదర్శి మణికంఠ, కళాశాల అధ్యక్షుడు అరుణ్, తదితరులు పాల్గొన్నారు.

వీర్నపల్లి: మండలకేంద్రంలో భారత విద్యార్థి ఫెడరే షన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మండల మహాసభను ఆదర్శ పాఠశాలలో నిర్వహించారు. జిల్లా ఉపాధ్య క్షుడు జాలపెల్లి మనోజ్ కుమార్ హాజరై మాట్లా డారు. ఫిబ్రవరి5,6 తేదీల్లో ఎస్ఎఫ్ఐ జిల్లా మహాస భలను విజయవంతం చేయాలన్నారు. అనంతరం ఎస్ ఎఫ్ ఐ మండల కమిటీ ఎన్నుకున్నారు. మం డల అధ్యక్షుడిగా రాబిన్సన్, కార్యదర్శిగా వినయ్ లను ఎన్నుకున్నారు. ఎస్ఎఫ్ఐ నాయకులు సం దీప్, వర్షిత్, కిరణ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

గంభీరావుపేట: ప్రభుత్వం విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కల్యాణ్‌కుమార్ డిమాండ్ చేశారు. మండ లకేంద్రంలో ఎస్ఎఫ్ఐ మండల మహాసభ నిర్వ హించారు. అద్దె భవనాల్లో కొనసాగుతున్న కేజీబీవీ, గురుకులాలకు పక్కా భవనాలు నిర్మించాలని సభ లో తీర్మానించారు. ఫిబ్రవరి 5, 6 తేదీల్లో నిర్వహిం చనున్న జిల్లా మహాసభలను విజయవంతం చేయా లని కోరారు. అనంతరం మండల కమిటీని ఎన్ను కున్నారు. అధ్యక్షుడిగా శివచరణ్, ప్రధాన కార్యద ర్శిగా కిరణ్‌తేజ, ఉపాధ్యక్షులుగా నవీన్, అరుణ్, కమిటీ సభ్యులుగా తేజ, భానుచందర్, రాకేశ్, విజయ్, గౌతమ్, శివ, మహేశ్, మనీష, సాయి, మేఘన, అక్షయ, అంకిత, భారతి ఎన్నికయ్యారు.

● కార్యవర్గం ఎన్నిక

ఇల్లంతకుంట: దాచారం ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడిగా బర్ల దేవరాజు,ఉపాధ్యక్షులుగా బర్ల సంజీవ్, క ట్కూరి ముత్యం, భాను, ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాస్, సహాయ కార్యదర్శులుగా గజ్జల బాబు, శ్రీనివాస్, కోశాధికారిగా గజ్జ ల భూపతి, ప్రచార కార్యదర్శిగా రమేశ్, సలహాదారులుగా గజ్జల రామయ్య, రాజమల్లు, తిరుపతి, దేవరాజు, ఏక గ్రీవంగా ఎన్నికయ్యారు.

● దిష్టిబొమ్మ దహనం అడ్డగింత

బోయినపల్లి: మండలకేంద్రంలోని అంబేడ్కర్ చౌర స్తాలో మంగళవారం కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ దిష్టిబొమ్మను దహనం చేసేందుకు యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఏనుగుల అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో యత్నించగా పోలీసులు అడ్డుకున్నారు.

● ఇసుక టిప్పర్ పట్టివేత

ముస్తాబాద్: మండలంలోని రామలక్ష్మణపల్లెలో మంగళవారం వేకువజామున ఇసుక టిప్పర్‌ను పట్టుకున్నామని ఎస్సై గణేశ్ తెలిపారు. రామలక్ష ్మణపల్లెకు చెందిన వ్యక్తి మానేరు ఇసుకను టిప్పర్‌లో తరలిస్తున్నారనే సమాచారం మేరకు గాలింపు చేప ట్టగా టిప్పర్ దొరికిందన్నారు. అలాగే టిప్పర్ యజమాని కారు, బైక్‌ను స్వాధీనం చేసుకోని కేసు నమోదు చేశామన్నారు. ఇదిలా ఉండగా ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారనే సమాచారం మేరకు మీడియా కవరేజీకి వెళ్లిన తనపై తప్పుడు ఆరోప ణలతో కేసు నమోదు చేశారని దేవరాజు పేర్కొ న్నారు. మానేరు ఇసుక అక్రమ రవాణా జోరుగా సాగుతోందని, టిప్పర్లు వాహనాల ఫొటోలు తీసి నందుకే తన ఇంటికి వెళ్లి బెదిరింపులకు గురిచేశా రని దేవరాజు అన్నారు. పోలీస్ అధికారులు నిజనిజాలు తెలుసుకుని విచారణ చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

● సీఐని కలిసిన శేఖర్‌గౌడ్

వేములవాడఅర్బన్: వేములవాడ మండల బీజేపీ అధ్యక్షుడిగా ఇటీవల నియామకమైన బుర్ర శేఖర్ గౌడ్ వేములవాడ టౌన్ సీఐ వీరప్రసాద్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. బీజేపీ నాయకులు లక్ష్మణ్, శంకర్, పూర్ణచంద్, నర్సయ్య, తదితరులు ఉన్నారు.

● సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం

రుద్రంగి: సీఎం రేవంత్ రెడ్డి, విప్ ఆది శ్రీనివాస్, రాష్ట్ర కో ఆపరేటివ్ యూనియన్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, కాంగ్రెస్ బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి ముత్యాల సునీల్ రెడ్డి చిత్రపటా నికి మంగళవారం క్షీరాభిషేకం చేసినట్లు మండల కాంగ్రెస్ నాయకులు తూము జలపతి పేర్కొన్నారు.

● బోరుమోటార్ వైరు చోరీ

ఎల్లారెడ్డిపేట: మండలకేంద్రంలోని కిషన్‌దాస్‌పేట పెద్దమ్మ ఆలయం వద్ద ఉన్న బోరుమోటార్ వైరును గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లారు. దీంతో అక్కడి కాలనీవాసులకు నీటికష్టాలు మొదలయ్యాయి. ఈ విషయాన్ని గ్రామపంచాయతీ కార్యదర్శి ప్రవీణ్‌కు కాలనీవాసులు తెలిపారు. తమ కాలనీలో నీటి సమ స్యను పరిష్కరించాలని కోరారు.

● భూమిపూజ

తంగళ్లపల్లి: గ్రామపంచాయతీ సమీపంలోని ఒడ్డెర కాలనీలో మంగళవారం కమ్యూనిటీ హాల్ నిర్మా ణానికి భూమిపూజ చేశారు. కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ నేరెళ్ల నర్సింగం గౌడ్, సిరిసిల్ల సింగిల్ విండో వైస్ చైర్మన్ వెంకటరమణారెడ్డి, మాజీ ఎం పీపీ పడిగెల మానస, మాజీ సర్పంచ్ అనిత, కాంగ్రె స్ మండల అధ్యక్షుడు ప్రవీణ్ జే టోని, నాయకులు వైద్య శివప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

● నియామకం

ఇల్లంతకుంట: మండ లంలోని పాత్తూర్ కాం గ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ఇరుమల్ల నర్సయ్యను నియమిస్తూ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాఘవరెడ్డి నియామ కపత్రం అందించారు. నాయకులు పసుల వెంకటి, హనుమంత రెడ్డి, కరుణాకర్ రెడ్డి, మహేందర్ రెడ్డి, సు రేందర్ రెడ్డి, నరేశ్, త దితరులు పాల్గొన్నారు